## బ్రాహ్మణుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

### మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



ఆనంద్‌బాగ్‌లో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 8: బ్రాహ్మణుల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని మల్కాజిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం సంఖేపల్లి సుధాకర్ శర్మ, సుమలత శర్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. స్వయం ఉపాధి, విదేశీ విద్య, దూపదీప నైవేద్య పథకం అమలు పరుస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను మరోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించడానికి కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ఫలితాలు చూసి వివిధ పార్టీల నుంచి పార్టీలో చేరడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి వచ్చిన దాదాపు 70మంది అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఐనార్ కుమార్, చంద్రకళ, గీత, భరద్వాజ్, శ్రీధర్, జ్యోతి, రజని, రేణుక, రాజ్యలక్ష్మి, భారతి, గిరిజ, మీనాక్షి, వింధ్య, సత్తయ్య, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## 'మల్కాజిగిరి'ని అభివృద్ధి పరుస్తాం..

### బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



వినాయక్‌నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 8: మోడల్ మల్కాజిగిరిగా అభివృద్ధి పరుస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వినాయక్‌నగర్‌లో జరిగిన సమావేశంలో యువకులు, ఆటో కార్మికులకు గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లలో మర్రి రాజశేఖర్ రెడ్డి పాదయాత్రచేసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పడుతున్న బాధలను తీర్చడానికి సీఎం కేసీఆర్ మల్కాజిగిరిని పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాలని ఆశీర్వదించి టికెట్ ఇచ్చి పంపించారని అన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. యువకులు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, ఆటో, ట్రాలీ, డ్రైవర్స్ సంఘాలు స్వచ్ఛంగా వచ్చి పార్టీలో చేరుతుండటం హర్షణీయమని అన్నారు. పార్టీలో చేరినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరశు రాంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సూర్తి, కార్యదర్శి గుప్తా, హేమంత్‌రెడ్డి, జేఏసీ వెంకన్న, గుత్తి చందు, పెంటర్ వెంకటేశ్, శ్రీను, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గానికి ఏడు నామినేషన్‌లు

మల్కాజిగిరి, నవంబర్ 7: మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికలకు బుధవారం ఏడు నామినేషన్‌లు వచ్చినట్లు ఎన్నికల అధికారి రవికిరణ్ అన్నారు. బీజేపీ నుంచి ఆకుల రాజేందర్, ప్రజా ఏక్తా పార్టీ నుంచి గడ్డం పద్మజ, దేశ్‌జనహిత్ పార్టీ నుంచి షేఖ్‌ఫైయజ్ అహ్మద్, ఇండిపెండెంట్‌లుగా కందిబండ నర్సింహరావు, శోభన్‌బాబు, పీసరి విగ్నేశ్వర్ రెడ్డి, రావికోటి మదర్ మోహన్‌లు నామినేషన్‌లు వేశారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ.. నామినేషన్లు వేయడానికి వస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.



## బీఆర్ఎస్‌లో చేరిక..

నేరేడ్‌మెట్ సరస్వతీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో మాజీ కార్పొరేటర్ కె.శ్రీదేవి హన్మంతరావు, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి.. వారి అనుచరులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రులు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**– నేరేడ్‌మెట్, నవంబర్ 8**



నేరేడ్‌మెట్‌లోని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఉత్సహపరుస్తున్న మంత్రి హరీష్‌రావు



ఆత్మీయ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, మహిళలు

## గులాబీ శ్రేణుల్లో జోష్

నేరేడ్‌మెట్‌లోని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది. ముఖ్య అతిథులుగా మంత్రులు హరీష్‌రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌లు హాజరుకాగా.. పార్టీ నేతలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా మంత్రులు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. సమావేశం సందర్భంగా ఆ ప్రాంతమంగా గులాబీమయంగా మారింది. అలాగే.. మంత్రుల చుట్టూ చేరి సెల్ఫీల కోసం ఎగబడ్డారు. **– మల్కాజిగిరి, నవంబర్ 8**



బీఆర్ఎస్ నేతలు, మహిళలతో సెల్ఫీ దిగుతున్న మంత్రి హరీష్‌రావు



ఆత్మీయ సమావేశం అనంతరం భోజనం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యం

మల్కాజిగిరి, నవంబర్ 8: బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం అల్వాల్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా.. వారిని చైర్మన్ నందికంటి శ్రీధర్, అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిలు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు.. మాట్లాడుతూ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలు ఆర్థికంగా ఎదగడనికి తోడ్పతున్నాయని అన్నారు. డోలి రమేశ్, నక్కా శేఖర్‌గౌడ్, పవన్‌కుమార్, సతీశ్, అతీక్, జితేందర్‌ముదిరాజ్, రవి ముదిరాజ్, భాస్కర్ యాదవ్, దుర్గేశ్, సతీష్‌యాదవ్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.



అల్వాల్‌లోని కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువతకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

## శ్మశానవాటికల సమస్యలను పరిష్కరిస్తాం..

మల్కాజిగిరి, నవంబర్ 8: మల్కాజిగిరి నియోజకవర్గంలోని శ్మశానవాటికల సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వినాయక్‌నగర్, వెంకటాపురం, నేరేడ్‌మెడ్, అల్వాల్ డివిజన్‌లలో ఆయన పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్మశానవాటికల్లో కుల సంఘాల సమన్వయంతో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. చెత్త డంప్ యార్డు వల్ల వ్యాధులు వ్యాపిస్తాయని, వాటిని ఎన్నికల తర్వాత తొలగిస్తామని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, మర్రి మమతారెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, అమీనుద్దీన్, గుత్తి రామచందర్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.



కాకతీయనగర్ కాలనీ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి డివిజన్, గీతానగర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి మమతారాజశేఖర్‌రెడ్డి